

ఉష్ణోగ్రత : గరిష్ఠం 37.0 కనిష్ఠం 19.2

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (బుధవారం సాయంత్రం)

సహర్: 4:53 (గురువారం ఉదయం)

నన్ను కాపాడింది తిరుమలేశుడే..

» చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్



తిరుమలలో సీఎస్ రంగరాజన్

మొయినాబాద్ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : తనపై గత నెల జరిగిన భయంకరమైన దాడి నుంచి శ్రీవారే కాపాడారని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్. రంగరాజన్ అన్నారు. ఏపీలోని తిరుమల శ్రీవారిని సోమవారం ఆయన దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో మీడియాతో ఆయన మాట్లాడుతూ దాడి తర్వాత కలియుగ వైకుంఠం తిరుమలను సందర్శించాలని తన మనసులో కోరిక కలిగిందన్నారు. ఈ క్రమంలో స్వామి పాదపద్మాలకు నమస్కరించుకోవాలని తిరుమలకు వచ్చానని చెప్పారు. కాగా, స్వామివారికి భక్తులు సమర్పించే కానుకలను రోడ్ల నిర్మాణాలకు కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధర్మపరిరక్షణ, వేదధర్మ ప్రతిష్ఠకు వినియోగించేలా టీటీడీ బోర్డు చైర్మన్, సభ్యులు చర్యలు తీసుకోవాలని రంగరాజన్ కోరారు. అక్కడక్కడా ఉండే దేవాలయాల్లో నిత్య కైంకర్యాలకు అవసరమైన నిధులను సమకూర్చే బాధ్యతను టీటీడీ స్వీకరించాలని కోరారు. తిరుమలలో బ్రహ్మాండమైన ఏర్పాట్లు కనిపిస్తున్నాయని, ఇవి ఇలానే కొనసాగాలన్నారు. రంగరాజన్ వెంట పవన్‌కుమార్ ఉన్నాడు.



మొదటి బహుమతి లక్కీ డ్రా కూపన్‌ను తీస్తున్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ



డ్రా అనంతరం రెండో బహుమతి పొందిన కూపన్‌ను చూపుతున్న జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కళ్యాణ్‌సింగ్ చిత్రంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రా

విజేతల ఎంపిక

హైదరాబాద్ యూనిట్‌లో డ్రా ● విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పిన అతిథులు

● ప్రథమ బహుమతిగా బైక్ గెలుపొందిన వేణుకృష్ణ



తృతీయ బహుమతికి ఎంపికైన కూపన్‌ను చూపుతున్న చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్

విజేతలు వీరే

ప్రథమ బహుమతి
సొప్పదండి వేణుకృష్ణ, సిద్దిపేట
ద్వితీయ బహుమతి
జి.సువర్ణలక్ష్మి, హైదరాబాద్
తృతీయ బహుమతి
ఎం.చెన్నయ్య, నాగర్‌కర్నూల్

హైదరాబాద్ సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవ పురస్కారంలో భాగంగా హైదరాబాద్ యూనిట్‌లో కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు, సర్క్యులేషన్ సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రథమ విజేతను సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, ద్వితీయ విజేతను జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కళ్యాణ్‌సింగ్ ఠాగూర్, తృతీయ విజేతను చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్ డ్రా తీసి ఎంపిక చేశారు. విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ విజేతకు మోటార్ బైక్, ద్వితీయ విజేతకు 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, తృతీయ విజేతకు 32 ఇంచుల టీవీ అందజేయనున్నారు. అలాగే మరో 200 మందిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, డీసీఎం రవి, సిబ్బంది పాల్గొన్నారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు 7

ఇంతకు ముందు, ఇకపైనా ఆంధ్రజ్యోతే



చాలా రోజులుగా మేం 'ఆంధ్రజ్యోతి' పాఠకులుగా ఉన్నాం. పోస్టు ద్వారా కూపన్లను పంపించాం. మొదటి బహుమతిగా బైక్ వచ్చిందని 'ఆంధ్రజ్యోతి' నుంచి ఫోన్ రాగానే చాలా సంతోషం అనిపించింది. వార్తల్లోనే కాదు ఆంధ్రజ్యోతి చేసే ప్రతిపనిలోనూ జెన్యూనిటీ ఉంటుందని అనిపించింది. ఇంతకు ముందు, ఇకపైనా మా ఇంట్లో ఉండే పత్రిక 'ఆంధ్రజ్యోతి' మాత్రమే. థ్యాంక్యూ ఆంధ్రజ్యోతి.

\- సొప్పదండి వేణుకృష్ణ, మొదటి బహుమతి విజేత

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే అభిమానం



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే మా కుటుంబానికి అభిమానం. పదేళ్లుగా పత్రిక చదువుతుంటాను. సంస్థ ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసే 'కొత్త పలుకు' ఆసక్తిగా ఉంటుంది. రెండేళ్లుగా లక్కీడ్రా కూపన్లను పంపిస్తున్నాను. ఈ సంవత్సరం రెండో బహుమతి గెలుపొందడం ఆనందంగా ఉంది.

\- జి.సువర్ణ లక్ష్మి, హైదరాబాద్

పేదల భూములు లాక్కోవడానికి పోటీపడుతున్న ప్రభుత్వాలు

» సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య

యాచారం,/కందుకూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పేదల భూములు తీసుకోవడానికి ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి పియాదయ్య ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేసిందని, దానిని వ్యతిరేకించిన కాంగ్రెస్ నేడు అధికారంలోకి రాగానే అదే పని చేస్తుందని విమర్శించారు. ఫార్మాసిటీ బాధిత గ్రామాలైన ఆకులమైలారం సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల తదితర గ్రామాలలో మంగళవారం జీపుజాతను యాదయ్య ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వం యాచారం, కందుకూరు మండలాల్లో 10వేల ఎకరాల అసైన్డ్ భూములు తీసుకుందని, ఇప్పుడు ఫ్యూచర్‌సిటీ పేరుతో మరో 20వేల ఎకరాలు తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. మొండిగౌరెల్లిలో 821ఎకరాల భూములు తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం దారుణమన్నారు. ఇందుకు నిరసనగా ఈనెల 27, 28తేదీలలో యాచారం మండలం మేడిపల్లి నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.రాంచందర్, ఆలంపల్లి నర్సింహ్మ, బి.బాలరాజ్, నాయకులు పి. అంజయ్య, పోల్కం శ్రీరాములు, నేముల నర్సింహ్మ, రావులకృష్ణ, శివయ్య తదితరులున్నారు.

టీడీపీకి పూర్వవైభవం తేవాలి



బక్కని నర్సింహులుతో ఎల్లని యాదయ్య గౌడ్ తదితరులు

మొయినాబాద్ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కష్టపడాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు పిలుపునిచ్చారు. ఇప్పుడున్న రాజకీయాలు బాగా లేవని, యువతను రాజకీయాల్లోకి తీసుకువస్తే మార్పు సాధ్యమవుతుందన్నారు. మొయినాబాద్ మండల టీటీడీపీ ఇన్‌చార్జి ఎల్లని యాదయ్య గౌడ్ మంగళవారం షాద్‌నగర్‌లోని బక్కని నర్సింహులును ఆయన ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీలతరెడ్డి

ఉపాధి పనులు వినియోగించుకోవాలి

» డీఆర్‌డీఏ పీడీ శ్రీలతరెడ్డి

» చేవెళ్లలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ

చేవెళ్ల, మార్చి 25(ఆంధ్రజ్యోతి) : ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీలతరెడ్డి సూచించారు. మంగళవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండలంలో 37 గ్రామ పంచాయతీల్లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం కింద చేపట్టిన పనుల వివరాలు ఫీల్డ్ అసిస్టెంట్లు చదివి వినిపించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ.. చేవెళ్ల మండలంలో మొత్తం రూ. 1 కోటి 58 లక్షల ఉపాధి పనులు జరిగాయని వివరించారు. ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్, విజిలెన్స్ అధికారి కొండయ్య, క్వాలిటీ కంట్రోలర్ సునీత, నందు, ఏపీడీ చరణ్‌గౌతమ్, ఈసీ రాజశేఖర్ ఉన్నారు.

ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

» జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు

యాచారం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): తీవ్ర వర్షాభావ పరిస్థితులుండడంతో ఆరుతడి పంటలు సాగు చేసుకోవడం మేలని జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు సూచించారు. మంగళవారం యాచారం మండలంలోని చౌదర్‌పల్లి రైతు వేదికలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుతడి పంటలకు నీటి అవసరం తక్కువగా ఉంటుందని, డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగంతో భూగర్భ జలాలను పరిరక్షించుకోవచ్చన్నారు. పంట మార్పిడి విధానం పాటించకపోవడంతో దిగుబడి తక్కువగా వస్తుందన్నారు. వరి సాగు చేసిన పొలంలో కూరగాయలు, ఆకుకూరలు, ఇతర పప్పుదినుసులు సాగు చేసుకోవాలన్నారు. తద్వారా నేలసారవంతాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. వేసవిలో దుక్కులు దున్నితే పంటలకు చీడపీడ ఉండదన్నారు. సేంద్రియ ఎరువులు వాడితే పంటకు మేలు జరుగుతుందని సూచించారు. ఐఎస్ఐ గుర్తు ఉన్న నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.

ఆహ్లాదం.. ఆమడ దూరం!

ప్రారంభానికి నోచని కమ్మదనం అర్బన్ ఫారెస్ట్ పార్కు

ప్రజలకు ఆహ్లాదం పంచడానికి.. చిన్నారులు ఉల్లాసంగా గడపడిపేందుకు ఏర్పాటు చేసిన కమ్మదనం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రారంభానికి నోచుకోవడం లేదు. పదేళ్ల క్రితమే నిర్మాణం ప్రారంభమైనా సరైన వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. పార్కు నిర్వహణ కొరవడి కమ్మదనం అడవిలోని జంతువుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతుంది. అడవుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్న ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమవుతోంది. ఇప్పటికైనా కమ్మదనం పార్క్‌లో వసతులు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పార్కులో అందమైన నిర్మాణాలు

నిర్వహణ లేక అధ్వాన స్థితికి...

పట్టించుకోని హెచ్ఎండీఏ అధికారులు

వినియోగంలోకి వస్తే ప్రజలకు వినోదం



అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రధాన ద్వారం



పార్కులో సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన నిర్మాణం

షాద్‌నగర్‌రూరల్, మార్చి25(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఆహ్లాదానికి దూరమవుతున్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం శివారులోని అడవిలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రారంభానికి నోచుకోవడం లేదు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో పదేళ్ల క్రితమే నిర్మాణం ప్రారంభించినా కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో పార్కును ప్రారంభించ లేదు. ఆ దిశగా అధికారులు కాని, పాలకులు

మిగతా 8వ పేజీలో...

పార్కును త్వరగా ప్రారంభించాలి



పార్కును త్వరగా ప్రారంభిస్తే ప్రజలకు ఆహ్లాదం అందుతుంది. చాలా ఏళ్లుగా ప్రారంభిస్తారని ఎదురుచూస్తున్నాం. పార్కులో సౌకర్యాలు కల్పిస్తే అడవికి పూర్వ వైభవం వస్తుంది. అధికారులు ఆ దిశగా చొరవ చూపాలి.

రాజు, మాజీ ఉప సర్పంచ్, కమ్మదనం



మయూర వయ్యారం

ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో మయూరం సందడి చేసింది. పచ్చని పొలాల మధ్య పురివిప్పి నాట్యం ఆడింది. తన వయ్యారాల నడకతో చూపరులను మైమరిపించింది.

షాద్‌నగర్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి)

న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని

పటిష్ట పర్చాలి

» అడ్వకేట్ ఇజ్రాయెల్ హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి

» ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



విలేకరులతో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

మహేశ్వరం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో న్యాయవాదులకే రక్షణ లేకుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేని పరిస్థితి నెలకొందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. దళిత జాతికి చెందిన సీనియర్ న్యాయవాది ఇజ్రాయెల్ దారుణ హత్యకు గురికావడం బాధాకరమని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో మంగళవారం జరిగిన ఇజ్రాయెల్ అంత్యక్రియలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూసే న్యాయవాదులకే రక్షణ కరువైందని, ఎవరిని చంపినా శిక్షలు పడవనే ధీమాతో దారుణాలకు ఒడికడుతున్న వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని డిమాండ్‌చేశారు. అడ్వకేట్లపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, ఇప్పటికైనా ఇలాంటివి పునరావృతం కాకుండా న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టపర్చాలన్నారు. ఇజ్రాయెల్ హత్య నిందితుడు ఎలక్ట్రీషియన్ అని చెబుతున్నా.. ఈ దారుణ ఘటన వెనుక ఎవరో ఉన్నారనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విషయంలో బార్ కౌన్సిల్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, న్యాయ మూర్తులు కూడా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



తుమ్మలూరులో ఇజ్రాయెల్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

ముగిసిన అంత్యక్రియలు

హైదరాబాద్ చంపాపేటలో దారుణహత్యకు గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, న్యాయవాది ఎర్రబాపు ఇజ్రాయెల్ అంత్యక్రియలు స్వగ్రామమైన తుమ్మలూరులో మంగళవారం ముగిశాయి. అంత్యక్రియల్లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, పాశం లక్ష్మీపతిగౌడ్, కె. జంగయ్యయాదవ్, దేప భాస్కర్‌రెడ్డి, మద్ది కరుణాకర్‌రెడ్డి, కృష్ణానాయక్, మనోహర్, రఘుపతి, కూన యాదయ్య, ఏనుగు జంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, బక్కనిరవి, ప్రశాంత్‌రెడ్డి, గంట నర్సిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బాబు, ప్రశాంత్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో రోడ్డు ప్రమాదం

● స్కూటీపైకి దూసుకెళ్లిన లారీ.. ఒకరి మృతి

7

విధులు బహిష్కరించిన న్యాయవాదులు


విధులు బహిష్కరించిన న్యాయవాదులు

వికారాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఓ న్యాయవాదిని దారుణంగా హత్య చేసిన ఘటనపై వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బార్ అసోయేషన్ సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్, జూనియర్ న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోడం లేదని వారు విమర్శించారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

నాపరాళ్ల అక్రమ తరలింపు..లారీల సీజ్


కరన్‌కోట్ పోలీసుస్టేషన్ వద్ద సీజ్ చేసిన లారీలు

తాండూరు రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్ నాపరాతి గనుల నుంచి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా నాపరాళ్లను తరలిస్తున్న 11లారీలను సీజ్ చేసినట్లు తాండూరు మైన్స్ ఏడీ సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని జినుగుర్తి గ్రామశివారులో సోమవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్, తెలంగాణ రాష్ట్రంలోని ఓగీపూర్, మల్కాపూర్ నాపరాతి గనుల నుంచి అక్రమంగా నాపరాతిని తరలిస్తున్న 11లారీలను సీజ్ చేశామన్నారు. అట్టి లారీలపై పెద్ద ఎత్తున జరిమానా విధిస్తామన్నారు.

అంగన్‌వాడీలను అందంగా తీర్చిదిద్దుతాం


కేంద్రంలో సరుకులను పరిశీలిస్తున్న సీడీపీవో శ్రీలక్ష్మి

పెద్దేముల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దుతున్నామని సీడీపీవో శ్రీలక్ష్మి అన్నారు. మండల కేంద్రంతో పాటు చైతన్యనగర్ గ్రామాల్లో సీడీపీవో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లలో వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. రిజిష్టర్లలో పేర్కొన్న విధంగా స్టాకు ఉందా.. లేదా.. అని క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి నాగరాణి పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కొడంగల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి విశేషపూజలతో పారువేట మండపంలో వేంచేపు నిర్వహించారు.


వేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

సమయపాలన పాటించకుంటే చర్యలు

డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు


డాక్టర్లతో మాట్లాడుతున్న నాగేంద్రబాబు

షాబాద్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): డాక్టర్లు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు హెచ్చరించారు. సోమవారం 'సమయానికి రాని డాక్టర్లు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో మంగళవారం షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. డాక్టర్ తబసుమ్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రాజేశ్

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

శంషాబాద్‌రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేశ్ అన్నారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో పీస్‌కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలను స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషినల్ డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐలు నరేందర్‌రెడ్డి, బాల్‌రాజ్, ప్రసాద్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

బొంరాస్‌పేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొత్తూర్ నుంచి మహంతీపూర్ వరకు బీటీ రోడ్డు పనులు, కొత్తూర్‌లో పల్లె దవాఖానాతో పాటు అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, దేశ్యానాయక్, మల్లేశ్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన గురుకుల విద్యార్థిని


అధ్యాపక బృందంతో స్వాతికాంజలి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఘట్‌కేసర్‌మున్సిపాలిటీ, అంకుశాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ (మహేంద్రహిల్స్) కళాశాల విద్యార్థిని స్వాతికాంజలి సత్తాచాటింది. హైదరాబాద్‌లోని గౌడియం ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో జరిగిన 1000 మీటర్ల పరుగు విభాగంలో కాంస్యం, 400 మీటర్ల పరుగు విభాగంలో రజత పతకం సాధించింది. ప్రశంసాపత్రంతో పాటు రూ.2500నగదు బహుమతి గెలుచుకుంది. దీంతో కళాశాల ప్రిన్సిపల్ స్నేహలత, పీడీ బిక్షపతి యాదవ్ ఆమెను అభినందించారు.

నూతన విద్యావిధానంతో విప్లవాత్మక మార్పు

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జయచంద్ర రెడ్డి


కంప్యూటర్‌ల్యాబ్ ప్రారంభిస్తున్న అధికారులు

కేశంపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నూతన విద్యావిధానంతో విద్యార్థుల్లో విప్లవాత్మక మార్పు వస్తుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జయచంద్రరెడ్డి అన్నారు. కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్‌లో కృత్రిమ మేధస్సును(ఏఐ)ఉపయోగించి విద్యార్థులకు సామర్థ్యాలను నేర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, శరత్ చంద్ర, స్వప్న, ఉమాదేవి, లలితకుమారి పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో పాల్గొన్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ ఠాగూర్, చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేపీ.సురేష్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, ఆంధ్రజ్యోతి అడ్వర్టైజ్‌మెంట్ జీఎం శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి మురళీకృష్ణ

కన్సొలేషన్ విజేతలు వీరే...

సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా	సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా
1.	ఎస్.శ్రీనివాస్	ముస్త్యాల	సిద్దిపేట	101	జి. మంజుల	వెలికట్ట	సిద్దిపేట
2.	రాఘవేంద్రరావు	ఉప్పల్	హైదరాబాద్	102.	ఎ.రామచంద్రారెడ్డి	చేర్యాల	సిద్దిపేట
3.	అమయా ఫాతిమా	సంగపూర్	సిద్దిపేట	103	బి.అశోక్	గోల్నాక	హైదరాబాద్
4.	మహబూబ్ సుభానా	హయత్‌నగర్	రంగారెడ్డి	104.	వి. లక్ష్మి	కొత్తపేట	హైదరాబాద్
5.	పి. లలితకుమారి	కొత్తపేట	హైదరాబాద్	105	ఎండి. షంషేర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
6.	పి.సంజన	సంగారెడ్డి	సంగారెడ్డి	106	ఎం.డి.విక్టోరియా	లాలాగూడ	హైదరాబాద్
7.	వి. అజయ్‌కుమార్	సికింద్రాబాద్	హైదరాబాద్	107.	బి.నరేష్	తాండూరు	వికారాబాద్
8.	కె.కృష్ణారావు	కొత్తపేట	హైదరాబాద్	108	పి. దీప్తి	పద్మారావునగర్	హైదరాబాద్
9.	వీరేశం శివనూరి	నాగోల్	హైదరాబాద్	109	ఎన్.జితేంద్ర సాయి	షేక్‌పేట్	హైదరాబాద్
10.	సాయిరోహిత్ పాతూరి	మెహిదీపట్నం	హైదరాబాద్	110	జి.అద్విత్	కొండాపూర్	హైదరాబాద్
11.	ఎం. సార్లకుమారి	ముసారంబాగ్	హైదరాబాద్	111	ఎం. భవిక	బోరబండ	హైదరాబాద్
12.	ఎస్.వెంకటేశ్వరరావు	నిజాంపేట్	హైదరాబాద్	112	కె.శ్రీనివాస్ రెడ్డి	దోమ	వికారాబాద్
13.	ఎం.గణేష్	సిద్దిపేట	సిద్దిపేట	113	గడ్డం సురేఖ	ఎల్కతుర్తి	వరంగల్
14.	సత్యనారాయణ	తుకారాంగేట్	హైదరాబాద్	114	సీహెచ్ చంద్రకళాధర్‌రావు	బేగంపేట	హైదరాబాద్
15.	శేషుపద్మనాభరావు	జహీరాబాద్	సంగారెడ్డి	115	సి.బి. శ్రీ రంగస్వామి	మల్లంపేట	హైదరాబాద్
16.	పాండు రంగారావు	మాదాపూర్	హైదరాబాద్	116	డాక్టర్ నందుల బుచ్చిరామయ్య	మాసబ్‌ట్యాంక్	హైదరాబాద్
17.	బి.శ్రీహరి	దోమలగూడ	హైదరాబాద్	117	కె.బస్వరాజ్	టేక్మాల్	మెదక్
18.	కె. సోమశేఖర్‌రెడ్డి	జగద్గిరిగుట్ట	హైదరాబాద్	118	ఎం.ఆషాలత	గీతానగర్	సంగారెడ్డి
19.	ఎండీ.అబ్దుల్ అలీం	బహదూర్‌పురా	హైదరాబాద్	119	జి.బాలచందర్	ఆందోల్	సంగారెడ్డి
20	శ్రీహన్	మలక్‌పేట	హైదరాబాద్	120	ఎం. రాములు	మెదక్	సిద్దిపేట
21	కె.రామచంద్రరావు	ఎర్రగడ్డ	హైదరాబాద్	121	బి.వి. రమణరావు	అమీర్‌పేట	హైదరాబాద్
22.	వి.సాంబశివరావు	బండ్లగూడ	హైదరాబాద్	122	పి.మహేశ్వరి	మెట్టుగూడ	హైదరాబాద్
23.	పి.స్నేహ	జహీరాబాద్	సంగారెడ్డి	123	పి.కృష్ణమూర్తి	ఖైరతాబాద్	హైదరాబాద్
24.	డాక్టర్ పి.ప్రసాద్ రావు	ఉప్పల్	హైదరాబాద్	124.	యు.సుజాత	రామచంద్రపురం	సంగారెడ్డి
25.	బి. శ్రీహరి	కొంపల్లి	మేడ్చల్	125	ఎ. హిమబిందు	పరిగి	వికారాబాద్
26.	జి.నవీన్	హవేలిఘణాపూర్	మెదక్	126	జె.కాశీనాథ్	హఫీజ్‌పేట్	హైదరాబాద్
27.	వి.నారాయణమ్మ	నాచారం	హైదరాబాద్	127	టి.పార్థీవ్ కృష్ణ	శంషాబాద్	రంగారెడ్డి
28.	పి.లింగంగౌడ్	శివంపేట	మెదక్	128	సి.చంద్రకళ	మెహిదీపట్నం	హైదరాబాద్
29.	ఎం.శ్రీరాములు	ఖైరతాబాద్	హైదరాబాద్	129	టి. వీరేశం	నిజాంపేట	హైదరాబాద్
30.	పి. భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్	130	ఎండి.సనా	గజ్వేల్	సిద్దిపేట
31.	కె.వెంకటేష్	బోరబండ	హైదరాబాద్	131	డి.ఇందిర	విద్యానగర్	హైదరాబాద్
32.	సీహెచ్. భద్ర	అత్తాపూర్	హైదరాబాద్	132	ఎస్. శేఖర్	హస్తినాపురం	హైదరాబాద్
33.	కె.అమృతరావు	ఇంద్ర కాలనీ	సంగారెడ్డి	133	కె.సిద్దిరెడ్డి	బోడుప్పల్	హైదరాబాద్
34.	కె.వినోద్	సిద్దిపేట	సిద్దిపేట	134	వి. నిత్య	మియాపూర్	హైదరాబాద్
35.	పి. హద్విత	కుత్బుల్లాపూర్	హైదరాబాద్	135	ఇ.నవితరెడ్డి	షాద్‌నగర్	రంగారెడ్డి
36.	ఎస్. మల్లికార్జున్‌రావు	జగద్గిరిగుట్ట	హైదరాబాద్	136	కె.బాలాగౌడ్	నారాయణఖేడ్	సంగారెడ్డి
37.	కె.సుధాకర్‌రెడ్డి	చైతన్యపురి	హైదరాబాద్	137	టి.లక్ష్మి	ఫిల్మ్‌నగర్	హైదరాబాద్
38.	బి.కస్తూరి దేవి	ఉప్పల్	హైదరాబాద్	138	కె. పున్నం రాజు	అంబర్‌పేట్	హైదరాబాద్
39.	బి. శశిరేఖ	బర్కత్‌పుర	హైదరాబాద్	139	ఎండి. జాఫర్	మేడ్చల్	రంగారెడ్డి
40.	ఎన్. భవిష్యరెడ్డి	ఉప్పల్	హైదరాబాద్	140	ఎం.ప్రత్యూష	పంజాగుట్ట	హైదరాబాద్
41.	టి.హరి ప్రసాద్	గండిపేట	హైదరాబాద్	141	వై.మాధురి	యాప్రాల్	హైదరాబాద్
42.	ఎస్. కృష్ణ	సరూర్‌నగర్	హైదరాబాద్	142	ఎం.కృష్ణ మోహన్	ఖైరతాబాద్	హైదరాబాద్
43.	ఎం.జయలక్ష్మి	అల్వాల్	హైదరాబాద్	143	టి.రామకృష్ణారావు	ఆదిత్యనగర్	హైదరాబాద్
44.	సాబీర్‌పాషా	మల్కాజ్‌గిరి	హైదరాబాద్	144	పి.బాలయ్య	హుస్నాబాద్	సిద్దిపేట
45.	సి.వెంకటేశ్వరరావు	గోల్కొండ	హైదరాబాద్	145	సి. విజయ్‌కుమార్	చేర్యాల	సిద్దిపేట
46.	మహమ్మద్ మదార్	సిద్దిపేట	సిద్దిపేట	146	ఇ.శ్రీకాంత్	రామాయంపేట	మెదక్
47.	జి.సునీత	ముషీరాబాద్	హైదరాబాద్	147	టి.తేజోభాస్కర్	అల్వాల్	హైదరాబాద్
48.	ఎస్‌కే. సమీర్	గజ్వేల్	సిద్దిపేట	148	ఎం.సహస్ర	కులకచర్ల	వికారాబాద్
49.	విధాతరాణి	యూసఫ్‌గూడ	హైదరాబాద్	149	పి. పద్మ	బాలానగర్	హైదరాబాద్
50.	జి. కార్తీక్	షేక్‌పేట	హైదరాబాద్	150	డి. ఆంజనేయులు	ఆమన్‌గల్	రంగారెడ్డి
51.	పి.వర్షిత	సరూర్‌నగర్	హైదరాబాద్	151	జి.సాగర్	హుస్నాబాద్	సిద్దిపేట
52.	మన్విత్	సికింద్రాబాద్	హైదరాబాద్	152	షేక్ కమల్‌బాషా	గోల్కొండ	హైదరాబాద్
53.	వర్షిణి	దమ్మాయిగూడ	మేడ్చల్	153	బి. సోమారెడ్డి	ఫిర్జాదిగూడ	హైదరాబాద్
54.	కేఆర్.రెడ్డి	జీడిమెట్ల	హైదరాబాద్	154	జి.శ్రీదేవి	కొత్తూరు	రంగారెడ్డి
55.	డి.శ్రుతి	ఎస్‌ఆర్ నగర్	హైదరాబాద్	155	పి.హనుమంత్ రెడ్డి	అబ్దుల్లాపూర్‌మెట్	రంగారెడ్డి
56.	పి. సమన్వితరెడ్డి	బోరబండ	హైదరాబాద్	156	వి.ఆధ్యరెడ్డి	నంగునూర్	సిద్దిపేట
57	పి.అనుపమ	అమీర్‌పేట	హైదరాబాద్	157	బి.విద్యాసాగర్	జహీరాబాద్	సంగారెడ్డి
58.	డి. రేఖ	చేర్యాల్	సిద్దిపేట	158	బి.కృష్ణ	గోషామహల్	హైదరాబాద్
59.	కె శ్రీదేవి	సిద్దిపేట	సిద్దిపేట	159	డి.భరత్	షాద్‌నగర్	రంగారెడ్డి
60.	టి.సందీప్	సిద్దిపేట	సిద్దిపేట	160	వి.హేమహర్షిత	నాచారం	హైదరాబాద్
61.	ఎన్. హరిబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్	161	బి.సత్యనారాయణ	పొన్నాల	మేడ్చల్
62.	శ్రీశైలం	షాద్‌నగర్	రంగారెడ్డి	162	బి.నవీన్‌యాదవ్	అల్మాస్‌గూడ	రంగారెడ్డి
63.	ఎస్. సుమీరా	రహమత్‌నగర్	హైదరాబాద్	163	ఎం.కార్తీక్	హఫీజ్ నగర్	హైదరాబాద్
64.	జి.వింద్యాప్రకాష్	జవహర్‌నగర్	హైదరాబాద్	164	ఎం. నర్సింహులు	పటాన్‌చెరు	సంగారెడ్డి
65.	వి.నాగపుష్పవతి	గచ్చిబౌలి	హైదరాబాద్	165	ఎం.వినోదమోహన్‌రెడ్డి	మేడ్చల్	మేడ్చల్
66.	జి.రమణ	చందానగర్	హైదరాబాద్	166	సయ్యద్ అమీర్ పీర్	టోలిచౌకి	హైదరాబాద్
67.	కె.లావణ్య	హైదర్షాకోట్	హైదరాబాద్	167	ఎస్.వీరన్న	పోతిరెడ్డిపల్లి	సంగారెడ్డి
68.	ఎ. హనుమంతుడు	దీనదయాళ్‌నగర్	హైదరాబాద్	168	టి.సత్యనారాయణ	నాగోల్	హైదరాబాద్
69.	ఎ.ఫాతిమా	రాజేంద్రనగర్	రంగారెడ్డి	169	జి.శ్యామ్ రావు	కళాసిగూడ	హైదరాబాద్
70.	జి.మహేష్	శంకర్‌పల్లి	రంగారెడ్డి	170	టి.సుశీల	హిమాయత్‌నగర్	హైదరాబాద్
71.	కె.శివవర్షిత	ధరూర్	వికారాబాద్	171	టి.రాధాకృష్ణమూర్తి	చిక్కడపల్లి	హైదరాబాద్
72.	డి.స్వప్న	గజ్వేల్	సిద్దిపేట	172	టి. ఆశ్రీత్ రెడ్డి	ఘట్‌కేసర్	మేడ్చల్
73.	పి.భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్	173	వి. జయతులసి	సఫిల్‌గూడ	హైదరాబాద్
74.	డి. సవిత	ఎల్‌బీనగర్	హైదరాబాద్	174	జి.అన్విత్	దుబ్బాక	సిద్దిపేట
75.	కె. నేహశ్రీ	బోరబండ	హైదరాబాద్	175	బి.రామచందర్	ఉప్పల్	హైదరాబాద్
76.	డి.వెంకటరమణారెడ్డి	బండ్లగూడ	హైదరాబాద్	176	టి. సమీర్ కుమార్	బీరంగూడ	హైదరాబాద్
77.	జె.సంతోషిమాత	సిద్దిపేట	సిద్దిపేట	177	టి. మల్లేశం	కూకట్‌పల్లి	హైదరాబాద్
78.	కె.నవీన	ఉప్పల్	హైదరాబాద్	178	ఎస్.రహేనా	బోరబండ	హైదరాబాద్
79.	కె.వెంకటేష్	కేశంపేట్	రంగారెడ్డి	179	వై. రాజేశ్వరి	మల్కాజిగిరి	హైదరాబాద్
80.	బి. మోహిత్‌శ్రీసాయితేజ	బాలానగర్	హైదరాబాద్	180	వి. శ్రీదేవి	మోతీనగర్	హైదరాబాద్
81.	యు.రచన	మాదాపూర్	హైదరాబాద్	181	ఎస్. రామస్వామి	నాగారం	మేడ్చల్
82.	ఎస్.రామనాథబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్	182	ఎన్. స్వర్ణకుమారిదేవి	కూకట్‌పల్లి	హైదరాబాద్
83.	డి.గోవిందమ్మ	యూసఫ్‌గూడ	హైదరాబాద్	183	ఎస్.మహేందర్	అల్వాల్	హైదరాబాద్
84.	డాక్టర్ నిహంత్‌రెడ్డి	బాలానగర్	హైదరాబాద్	184	డి.రాజు	హౌసింగ్ బోర్డు	మెదక్
85.	బి.ప్రియరంజన్	హయత్‌నగర్	రంగారెడ్డి	185.	టి.లావణ్య	నేరేడ్‌మెట్	హైదరాబాద్
86.	ఎం. రాజు	చిల్కూరు	రంగారెడ్డి	186	వి.జయశ్రీ	మెదక్	మెదక్
87.	వి. పవన్ కార్తీక్	మియాపూర్	హైదరాబాద్	187	ఎండి. షంషేర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
88.	పి.కనకప్రసాద్	బాలానగర్	హైదరాబాద్	188	ఎం.లక్ష్మి	మల్కాజిగిరి	హైదరాబాద్
89.	టి.వినిత	సిద్దిపేట	సిద్దిపేట	189	సి.నరేష్	మనోహరాబాద్	మెదక్
90.	ఎస్.వీరేశం	ఉప్పల్	హైదరాబాద్	190	సి.రాజ్యలక్ష్మి	బంజారాహిల్స్	హైదరాబాద్
91.	కె.పద్మావతి	మౌలాలి	హైదరాబాద్	191	జి.వైష్ణవి	దుబ్బాక	సిద్దిపేట
92.	పి.ప్రేమలత	ఫిర్జాదిగూడ	హైదరాబాద్	192	మేఘన	సికింద్రాబాద్	హైదరాబాద్
93.	టి.వెంకట నరేంద్రనాథ్	రామంతపూర్	హైదరాబాద్	193	ఎం.సాయిసుజన	కొంపల్లి	మేడ్చల్
94.	కె.లక్ష్మణ్	బాగ్‌అంబర్‌పేట్	హైదరాబాద్	194	కె.సాయిశాంతి	హస్తినాపురం	హైదరాబాద్
95.	కె.రామచంద్రరావు	మారేడ్‌పల్లి	హైదరాబాద్	195	డి.పరమేశ్వర్	రాజేంద్రనగర్	రంగారెడ్డి
96.	కె.లోకేష్	ముసారాంబాగ్	హైదరాబాద్	196	ఎం.అనీష్ రెడ్డి	సంగారెడ్డి	సంగారెడ్డి
97.	ఎ.శంకర్	బాలాపూర్	హైదరాబాద్	197	దేవేందర్	చింతల్	హైదరాబాద్
98.	ఓ. ప్రవీణ్ కుమార్	మోతీనగర్	హైదరాబాద్	198	ఎ.తనిష్క	ఆసిఫ్‌నగర్	హైదరాబాద్
99	కె. మదనాచారి	దమ్మాయిగూడ	మేడ్చల్	199	పి. సత్యనారాయణ	రాంనగర్	సిద్దిపేట
100.	జి.రుద్ర	సదాశివపేట	సంగారెడ్డి	200	రాజు	బోరబండ	హైదరాబాద్

డెయిరీ ఫామ్‌లో పెట్టుబడుల పేరుతో
రూ.20 కోట్ల మేర మోసం

10 గేదెలకు రూ.13 లక్షల చొప్పున వసూళ్లు

నెలకు రూ.2 నుంచి రూ.3 వరకు వడ్డీ ఆశ

కొందరు కోటిన్నర వరకు పెట్టుబడి



హైదరాబాద్ సిటీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): 'పది గేదెలకు రూ.13లక్షలు పెట్టుబడిగా పెడితే ప్రతీ నెలా రూ.2 నుంచి రూ.3 వడ్డీతో మీకు తిరిగి చెల్లిస్తాం. మా దగ్గర 500 వరకు గేదెలు ఉన్నాయి. దశాబ్దకాలంగా డెయిరీ ఫామ్ వ్యాపారం చేస్తున్నాం. గేదె పాల ద్వారా మంచి ఆదాయం వస్తుంది' అని నమ్మించి రూ.15 కోట్ల నుంచి 20 కోట్ల వసూలు చేసి నట్టేట ముంచారు.

పత్రికలో ఆకట్టుకునే ప్రకటన

'16ఏళ్లుగా విజయవంతంగా నడుస్తున్న డెయిరీ ఫామ్ వ్యాపారానికి మంచి పెట్టుబడిదారులు కావలెను. ప్రతి నెలా మంచి ఆదాయం ఉంటుంది' అని పత్రికలో (ఆంధ్రజ్యోతి కాదు) యాడ్ ఇచ్చారు. తమను సంప్రదించిన వారితో అజీజ్‌నగర్ కొండపల్లి డెయిరీ ఫార్మ్ డైరెక్టర్లుగా వేముల సుబ్బారావు, వేముల కుమారి, కె.రెడ్డప్ప మాట్లాడేవారు. తమ వద్ద సుమారు 500 గేదెలు ఉన్నాయని నమ్మించేవారు. వ్యాపార విస్తరణ కోసమంటూ 10 గేదెలకు రూ.13లక్షల చొప్పున కొందరితో కోటిన్నర వరకు పెట్టుబడిగా తీసుకున్నారు. తీసుకున్న డబ్బులకు వేముల సుబ్బారావు ప్రామిసరీ నోటును, చెక్కులను ఇచ్చారు.

ఒకటి, రెండు నెలలపాటు..

ఒకటి, రెండు నెలల పాటు చెప్పిన ప్రకారం వడ్డీ, లాభాల పేరుతో డబ్బులు చెల్లించేవారు. ఆ తర్వాత ఇవ్వడం మానేశారు. పెట్టుబడిదారులు నిలదీస్తే రకరకాల కారణాలతో తప్పించుకునేవారు. దీంతో బాధితులు అజీజ్‌నగర్‌కు వెళ్తే అక్కడ డెయిరీ ఫామ్ లేదు. గేదెలు కనిపించలేదు. వెంటనే వేముల సుబ్బారావు, రెడ్డప్పకు ఫోన్ చేస్తే ఫోన్లు పని చేయలేదు. దీంతో మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.15 కోట్ల నుంచి 20 కోట్ల మేర మోసం చేసినట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు కేసును సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి అప్పగించారు.

దివాళా తీశామంటూ..

డెయిరీ ఫామ్ పెట్టి దివాళా తీశామని పిటిషన్లు వేయడానికి సిద్ధమవుతున్నట్లుగా వేముల సుబ్బారావు వాట్సాప్ కాల్ చేసి కొందరికి సమాచారం ఇచ్చారని బాధితులు వాపోయారు. అదే నిజమైతే తమకు తీరని అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు. తమకు జరిగిన మోసంపై బాధితులు సీఎం రేవంత్‌రెడ్డికి కూడా లేఖలు రాశారు. కాగా, అజీజ్‌నగర్ సమీపంలోని నాగిరెడ్డిగూడలో మాజీ మంత్రి బంధువైన శ్రీనివాసరావుకు చెందిన 14 ఎకరాల భూమిని లీజుకు తీసుకొని వేముల సుబ్బారావు, అతని భార్య, కుమారుడు కలిసి కొండపల్లి డెయిరీ ఫామ్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

నాయకులు సహనాన్ని పాటించాలి

» టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నాయకులు సహనాన్ని పాటించాలని, వాక్‌శుద్ధితో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. షాద్‌నగర్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అధికారమే లక్ష్యంగా ఓటు బ్యాంకు రాజకీయాలు చేయొద్దని, ఉచితాలతో ప్రజలను సోమరులుగా మార్చొద్దన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలంగాణాకు వస్తే తమ పార్టీకి పతనం తప్పదని కొందరు భయపడుతున్నారని ఆరోపించారు.

ఆలయ భూమి కబ్జాకు యత్నం

» అడ్డుకున్న అధికారులు, గ్రామస్తులు



కబ్జాకు గురైన ఆలయ భూమి

షాద్‌నగర్‌రూరల్, మార్చి25(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల శివారు- 1లో ఉన్న హనుమాన్ ఆలయానికి సంబంధించిన భూమి ఆక్రమణకు గురవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హనుమాన్ ఆలయానికి సర్వే నంబర్ 33/19లో 40 ఎకరాల భూమి ఉంది. ఆలయం పక్కన రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యక్తి కొంత భాగం ఆలయ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తున్నాడని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దేవాదాయ శాఖ అధికారులు గ్రామస్తులతో కలిసి అక్కడికి వెళ్లి నిర్మాణాన్ని నిలిపివేశారు. కొత్తపేట రహదారిలో రోడ్డుకు అవతలి వైపున ఆలయానికి సంబంధించిన భూమి సుమారు సుమారు రూ.50 లక్షలు విలువచేసే అర ఎకరం ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ఈఓ శివకుమార్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. అలాగే భూమి మొత్తం సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు దరఖాస్తు చేశారు. ఆలయ భూమిలో రాళ్లు పాతుతుంటే గ్రామస్తులమంతా కలిసి అడ్డుకున్నామని వెలిజర్లకు చెందిన దొడ్డి రవీందర్ తెలిపారు. ఆలయ భూమికి సంబంధించి సర్వే చేస్తామని ఈఓ శివకుమార్ తెలిపారు.

మహిళపై దాడి.. 16 మందిపై కేసు

ఇబ్రహీంపట్నం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయపోల్‌లో ఓ ప్రేమ వివాహం విషయంలో మంగళవారం ఓ ఇంట్లో చొరబడి మహిళపై దాడి చేశారు. ఈ ఘటనలో పోలీసులు 16 మందిపై కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ గ్రామానికి చెందిన అచ్చన మహేష్ అదే గ్రామానికి చెందిన చేగూరి కావ్యశ్రీ ప్రేమించుకుంటున్నారు. రెండ్రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. ఈ పెళ్లి మహేష్ తల్లిదండ్రులు సుజాత, వెంకటేష్‌కు ఇష్టం లేదు. అయితే మంగళవారం ఉదయం కావ్యశ్రీ తల్లిదండ్రులైన సుజాత, వెంకటేష్‌తోపాటు మరికొందరు బంధువులు మహేష్ ఇంట్లోకి చొరబడి మహేశ్ సోదరి మౌనికపై దాడిచేసి గాయపరిచారు. దీంతో మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కావ్యశ్రీ తల్లిదండ్రులు సుజాత, వెంకటేష్‌సహా 16 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ జగదీష్ తెలిపారు.



కల్యాణం నిర్వహిస్తున్న దంపతులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

తాండూరురూరల్, మార్చి25(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం చెంగోల్‌లోని శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం మంగళవారం కనులపండువగా సాగింది. ఈ కల్యాణోత్సవంలో ఎస్.ఉమాదేవి, ఇంద్రసేనారెడ్డి దంపతులు వధూవరుల తరపున కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు కిషోర్ పంతులు, విజయ్ పంతులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్డె కృష్ణయ్య కల్యాణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. బావనోళ్ల నీలమ్మ, హన్మయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గౌడి మంజుల, వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రత్నమాల, రాము యాదవ్, సాయిపుత్ర హోంనీడ్స్ యజమాని, ధ్వజస్తంభం దాత బావనోళ్ల చంద్రకళ, శంకర్ యాదవ్‌తోపాటు పులేందర్, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటయ్య, విజయలక్ష్మి, ఎల్లప్ప, అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పల్లకీసేవా, స్వామివారి తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

శామీర్‌పేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మతసామరాస్యానికి ప్రతీక రంజాన్ అని స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని జామామసీద్‌లో మంగళవారం సాయంత్రం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ నాయకులు, ముస్లింలు మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.
దుద్యాల: మండలంలోని పోలేపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుడు విశాల్ మంగళవారం ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.
తాండూరు: పట్టణం క్లాసిక్ గార్డెన్‌లో మంగళవాం తాండూరు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.
తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం మతపెద్దలను విఠల్‌రెడ్డి, శ్రీశైల్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షులు అప్పు(నయీం), సీనియర్ నాయకుడు పట్లోళ్ల నర్సింహులు, మాజీ కౌన్సిలర్ ముక్తార్ నాజ్ పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

పరిగి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని పరిగి మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య సూచించారు. ఉన్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందశాతం రుణాల రికవరీ జరిగితే రెట్టింపు రుణాలు ఇస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా విభాగం అధికారిణి భాగ్యలక్ష్మీ,వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఇక్ఫాయ్ అంకుర సంస్థ, టీహబ్ మధ్య ఒప్పందం

శంకర్‌పల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలకు చెందిన ఇక్ఫాయ్ అంకుర సంస్థ-టీహబ్ ఫౌండేషన్ మధ్య మంగళవారం ఒప్పందం కుదిరింది. ఈమేరకు కళాశాలలోని ఇక్ఫాయ్ వైస్ ఛాన్సలర్ ఎల్. ఎస్ గణేష్, టీహబ్ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి సుజిత్ జాగీర్దార్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. వైస్ చాన్సలర్ ఎల్.ఎస్ గణేష్ మాట్లాడుతూ టీహబ్ ద్వారా ఇక్ఫాయ్‌లో చదువుతున్న విద్యార్థులకు టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన వస్తుందన్నారు. టీ హబ్ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి సుజిత్ జాగీర్దార్ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలకు సాంకేతిక సాయం చేయడంలో టీహబ్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీహబ్ సీనియర్ ఇన్వెస్టడ్ స్టార్టప్ ఫండ్ సీనియర్ డైరెక్టర్ చింటిరెడ్డి, చీఫ్ డెలివరీ అధికారి ఫణి, రిజిస్ట్రార్ విజయలక్ష్మి, ప్రొఫెసర్లు ఉన్నారు.

తిమ్మాపూర్‌లో రోడ్డు ప్రమాదం

» స్కూటీపైకి దూసుకెళ్లిన లారీ

» భార్య దుర్మరణం, భర్త పరిస్థితి విషమం

» కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

కొత్తూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యంగా లారీని నడుపుతూ ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో పాటు స్కూటిపైకి దూసుకెళ్లడంతో దానిపై ఉన్న దంపతుల్లో భార్య అక్కడికక్కడే దుర్మరణం చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన హృదయ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘోర ప్రమాదంలో మహిళ మృతదేహం ఛిద్రమైంది. ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, స్థానికుల కథనం ప్రకారం.. తిమ్మాపూర్ జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ కుడివైపు బోల్తా పడింది. లారీ అంతటితో ఆగకుండా ఆ పక్కనే వెళ్తున్న స్కూటీపై నుంచి దూసుకుపోయింది. దీంతో స్కూటీపై వెళ్తున్న బోయ సక్కుబాయి(38) అక్కడికక్కడే మృతిచెందగా, ఆమె భర్త బోయ పాండు(45)కు తీవ్ర గాయాలయ్యాయి. పాండు పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన అసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.



సక్కుబాయి (ఫైల్)

భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే...

కల్వకుర్తి మండలం రఘుపతిపేటకు చెందిన బోయ పాండుతో కొందుర్గుకు చెందిన సక్కుబాయికి కొన్నేళ్ల క్రితం వివాహమైంది. కాగా, వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పాండు హైదరాబాద్ అంబర్‌పేటలోని సీపీఎల్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుండగా, సక్కుబాయి మహేశ్వరం మండలం నాగులదోని తండాలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. సక్కుబాయి కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఇటీవల మహేశ్వరం మండలానికి బదిలీపై వెళ్లింది. వీరు రామాంతపూర్‌లో నివాసం ఉంటున్నారు. సక్కుబాయి తల్లిగారిల్లు కొందుర్గుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కొత్తూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాక్టర్ బోల్తా పడగా, లారీ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర గంటపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, ఎస్‌ఐలు మురళీగౌడ్, సత్యశీలరెడ్డిలు తమ సిబ్బందితో కలిసి క్రేన్‌ల సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేశారు. సక్కుబాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు.

రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై కేసు

శంషాబాద్ రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వాటర్ పైపులైన్లు ధ్వంసం చేశారని రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీపై మంగళవారం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. పాత శంషాబాద్ నుంచి మామిడిపల్లికి బీటీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీనిని రాఘవ కంపెనీ కాంట్రాక్ట్‌కు తీసుకుంది. కొద్ది రోజులుగా పనులు జరుగుతున్నాయి. ధర్మగిరి వద్ద హిటాచీతో రోడ్డును తవ్వుతుండగా పైపులు పగిలాయి. బాగు చేస్తామని చెప్పిన కాంట్రాక్టర్ ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో సోమవారం హెచ్ఎండబ్ల్యూ ఎస్‌బీ మేనేజర్ హసీనా ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కంపెనీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య శిబిరానికి స్పందన

తలకొండపల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో లేబర్ హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. శిబిరంలో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితాజ్యోతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కొత్తూర్-నందిగామ మండలాల సరిహద్దులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి కొత్తూర్ మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి రూ.5,01,116 భారీ విరాళాన్ని గురుస్వామి గిరీష్‌నాయర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. తనవంతుగా విరాళాన్ని అందజేశానని, అయ్యప్పస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి, బాతుక లక్ష్మయ్య, హరిజీవన్, రాంరెడ్డి, మామిడి యుగంధర్‌రెడ్డి, కుమారస్వామి, జెట్ట కుమార్, రాజు, శ్రీరాములు, శంకర్‌నాయక్ రవినాయక్, జయేందర్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, పాపిరెడ్డి, చిర్రరాజు, అశోక్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

కొత్తూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని స్థానిక వ్యవసాయాధికారి గోపాల్‌నాయక్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎమ్ఎఎమ్ పథకం ద్వారా బ్యాటరీ ఓపట్(మ్యాన్‌వల్ ఆపరేటెడ్), పవర్ న్యాప్‌సాక్ స్ప్రేయర్(పవర్ ఆపరేటెడ్), రోటవేటర్, డిస్క్ హారో, కల్టీవేటర్స్, యంబీ ప్లవ్, గేజ్‌వీల్స్, రోటోపడ్లర్ పరికరాలు ఉన్నాయని, కేవలం మహిళా రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్ పద్ధతిలో పరికరాలు అందజేస్తామని తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

కడ్తాల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కడ్తాల మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహా అన్నారు. కడ్తాల మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మంగళవారం సందర్శించి బాటసారులకు పంపిణీ చేశారు. వేసవి ముగిసే వరకు రాగి అంబలి కేంద్రం కొనసాగుతుందని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, జహంగీర్ అలీ, వెంకటేశ్, సత్యం, రమేశ్, సాయిప్రభు, రాజు, తరుణ్ ఉన్నారు.

అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు

కందుకూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్, వీవోల సంఘం మండల నాయకురాలు బర్కం పద్మ ఆరోపించారు. మంగళవారం వీవోల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ తలపెట్టిన నేపథ్యంలో పోలీసులు ఉదయమే వీవోలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామాల్లో వీవోల పాత్ర కీలకమని, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సునీత, రమ్య, సౌమ్య, మాధవి, మంజుల, తదితరులు ఉన్నారు.

ఆహ్లాదం.. ఆమడ దూరం!

(5వ పేజీ తరువాయి)

కానీ దృష్టి సారించలేదు. అడవి 860 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఫారెస్ట్ పార్కుగా అభివృద్ధి చేస్తే భవిష్యత్ తరాలకు పచ్చని అందాలు పంచుతుందనే యోచనతో అడవి చుట్టూ 11.9 కిలోమీటర్ల పొడవునా ప్రహరీ నిర్మాణం చేశారు. అడవిలో మట్టి రోడ్లను నిర్మించడంతో పాటు చుట్టూ మూడు మీటర్ల వెడల్పుతో నడిచేందుకు వీలుగా మరో దారిని ఏర్పాటు చేశారు. విహార యాత్రకు వచ్చేవారి కోసం అందమైన నిర్మాణాలు చేపట్టారు. విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు వీలుగా షెడ్డు నిర్మించారు. అయితే పార్కు నిర్వహణను ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం అడవిలో జంతువుల సంఖ్య గణనీయంగా తగ్గి పోయింది.

అడవిని సందర్శించిన ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కమ్మదనం అడవిని అప్పటి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఉల్ఫెన్‌సన్ నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి సందర్శించారు. ఈ ప్రాంతంలోనే వన సంరక్షణ సమితులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమయంలో అడవి అందాలను చూసి ఉల్ఫెన్‌సన్ మురిసి పోయారు. అడవి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులను కూడా మంజూరు చేశారు. తర్వాత ప్రభుత్వాలు మారడంతో


ఫారెస్ట్‌లో నిర్మించిన రోడ్లు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితులు రద్దు కావడంతో విలువైన కలప దొంగల పాలైంది. ఏపుగా పెరిగిన టేకు, జిట్రేగి, ఇతర అడవి సంపద కనుమరుగైంది. నాటి కమ్మదనం వన సంరక్షణ సమితికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు కూడ దక్కింది. అనంతర కాలంలో అడవి నిర్లక్ష్యానికి గురి కావడంతో అడవిలో ఉన్న లేళ్లు, దుప్పిలు, ఇతర జంతువులు చాలావరకు బయటికి వెళ్లిపోయాయి. పార్కులో అన్ని సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకొస్తే జంతువుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

అసంపూర్తిగా నిర్మాణాలు

గత బీఆర్ఎస్ హయాంలో సగానికి పైగా నిర్మాణం పూర్తిచేసుకున్న పార్కులో కొన్ని సౌకర్యాలు కల్పించలేదు. మూగ జీవాలకు నీటి వసతి కల్పించలేదు. గతంలో వాటర్ షెడ్ పథకం కింద చెక్ డ్యాంలు నిర్మించారు. కానీ వాటికి నిర్వహణ కొరవడి ధ్వంసమయ్యాయి. దీంతో వర్షం నీరు నిలువ లేని పరిస్థితి నెలకొనడంతో జీవాలు అల్లాడుతున్నాయి. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత అన్ని సౌకర్యాలతో పార్కును ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. పార్కు అభివృద్ధికి హెచ్ఎండీఏ కొత్త ప్రతిపాదనలు తయారు చేసిందని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. కొత్త ప్రతిపాదనలు ఏమిటనే దానిపై స్పష్టత లేదు. ఏదేమైనా పార్కును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అందరికీ ఉపయోగకరం

పార్కు అందుబాటులోకి వస్తే అందరికి ఉపయోగకరంగా ఉంటుంది. అడవి కూడ కొత్త అందాలు సంతరించుకుంటుంది. జీవాలకు నీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించి ప్రారంభించాలి.

- నర్సింలు, మాజీ సర్పంచ్, కమ్మదనం

ఇఫ్తార్ ఏర్పాటు అభినందనీయం

చేవెళ్ల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభారత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి ఆధ్వర్యంలో కేజీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అలాగే చేవెళ్లలో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీల చైర్మన్లు పెంటయ్య, సురేందర్‌రెడ్డి, గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాణెయ్య, మాజీ సర్పంచ్‌లు మధుసూదన్‌గుప్తా, ప్రభాకర్, రమేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు రాములు, రవీందర్‌రెడ్డి ఉన్నారు.


చేవెళ: ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే యాదయ్య

కడ్తాల్: మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాలలోని ఎంబీఏ గార్డెన్‌లో మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఆనంద్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీనికి రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ రజనీసాయిచంద్‌తో కలిసి హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మసీద్ అధ్యక్షులు రాహూఫ్, అహ్మద్ జానీ, జావేద్, అస్గర్‌అలీ, తదితరున్నారు.

పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆమనగల్లు, మార్చి25(ఆంధ్రజ్యోతి): పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల మండలాల్లో ఆయన పర్యటించారు. రూ. 2.56 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మాడ్గుల మండల కేంద్రంలో 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు రూ.12.70 లక్షలు మంజూరైన నేపథ్యంలో ఎమ్మెల్యే నారాయణ రెడ్డిని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు రూ.350 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం, ఆధునీకరిస్తున్నట్లు వివరించారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ సాయిరెడ్డి, ఓంప్రకాశ్ రెడ్డి, రవీందర్, జగన్, వెంకట్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, బాబా, యాదయ్య పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఘనంగా సుంకిరెడ్డి జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, గజ మాలతో సత్కరిస్తున్న నాయకులు

ఆమనగల్లు, మార్చి25(ఆంధ్రజ్యోతి): టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఎదుట కాంగ్రెస్ నాయకులు మండ్లీ రాములు, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాఘవేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలు చోట్ల మొక్కలు నాటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. సుంకిరెడ్డిని మండ్లీ రాములు, శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు గజమాలతో సత్కరించారు. పెద్ద ఎత్తున బాణా పేల్చి సందడి చేశారు. సుంకిరెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావ ధనుంజయ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, నాయకులు అప్పం శ్రీను, ఎంగలి బాలకృష్ణ, మల్లేశ్ నాయక్, రాజశేఖర్, శేఖర్‌రెడ్డి, రాఘవేందర్, ఇమ్రాన్‌బాబా, లక్ష్మణ్, శ్రీరాములు, పూసల సత్యం, వెంకటేశ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 250 మంది ఎంపిక

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా 68 రకాల కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 2,500 మంది యువతి, యువకులు ఉదోగ్యాలకు దరఖాస్తులు చేసుకోగా 250 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. క్యాక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అభినవ్‌రెడ్డి, శ్రీరాములు, కొండల్‌రెడ్డి, చంద్రశేఖర్, కొండల్, రాములు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నిందితుడికి ఉరి శిక్ష వేయాలి

ఆమనగల్లు, మార్చి25(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి అంజనేయులు కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రముఖ న్యాయవాదిని హత్య చేసిన దండగుడిని శిక్షించాలని కోరుతూ ఆమనగల్లు పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఆవరణ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు రామకృష్ణ, శేఖర్, మదు, మల్లేశ్, జగన్‌గౌడ్, గణేశ్, సంతోష్, కృష్ణ, మల్లేశ్, శిరీష్, బిక్కునాయక్, మురళీకృష్ణ, నరేందర్, సర్దార్, మల్లేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని ప్రముఖ న్యాయవాది, టీడీపీ రాష్ట్ర నాయకుడు అండేకార్ యాదిలాల్ అన్నారు. న్యాయవాది ఇజ్రాయెల్ హత్యను తీవ్రంగా ఖండించారు. మంగళవారం మహేశ్వరం మండలం తుమ్మలూరులోని ఆయన స్వగృహంలో ఇజ్రాయెల్ మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఆరుట్లలో మార్కెట్ ఏర్పాటు చేస్తాం


ఆరుట్లలో స్థలాన్ని పరిశీలిస్తున్న హన్మంత్‌రెడ్డి తదితరులు

మంచాల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఆరుట్లలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హన్మంత్‌రెడ్డి పేర్కొన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్‌తో కలిసి మంగళవారం ఆరుట్ల పాత సహకార సంఘ భవన ఎదుట ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నోముల గ్రామంలోని సహకార సంఘ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆరుట్లలో మార్కెట్ ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉందని. ఈ నెల 28న షెడ్ల నిర్మాణానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావలి బుగ్గరాములు, మాదగోని జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

కందుకూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఏఎంసీ డైరక్టర్ యుగేందర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేఖర్ అన్నారు. మండలంలోని దాసర్లపల్లిలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నల్లి యాదయ్య, బాల్‌రాజ్, విష్ణు, వెంకటేష్ పాల్గొన్నారు.

మంచాల: మండల పరిధిలోని దాథ్‌పల్లి తండాలో రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ నర్సింగ్ శేఖర్‌గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకడు పాలకుర్ల చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మాజీ సభ్యుడు రాజునాయక్, శ్రీధర్, మన్నెంరాజు, దేవేందర్, కుమార్, వెంకటేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

కొత్తూర్, మార్చి25(ఆంధ్రజ్యోతి): ఆశాల సమస్యలను పరిష్కారించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బీసా సాయిబాబా డిమాండ్ చేశారు. ఛలో కమిషనరేట్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశాలను ముందస్తు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ కొత్తూరులో మంగళవారం ర్యాలీ నిర్వహించి, వైజంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలు జాంగీర్‌బీ, మంజుల, అనిత, మాధి, లత, లక్ష్మి, ఇందిరా, నవనీత పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సంఘం మండల అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. మంగళవారం శంకర్‌పల్లి ఉప తహసీల్దార్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, కోశాధికారి భవాని ఉన్నారు.

కందుకూరు: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిండంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆరోపించారు. ఆశాలతో కలిసి శ్రీశైలం హైవేపై ధర్నా నిర్వహించారు. ఆండాలు, శ్రీలత, మాధవి, మంజుల, అనిత, అనురాధ, రేణుక తదితరులున్నారు.

సంక్షిప్తంగా..

ఎమ్మెల్యే రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

మంచాల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పాలకుర్ల చంద్రశేఖర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంచాలలో విలేకరులతో మాట్లాడుతూ నగరానికి చేరువలో ఉన్న ఈ ప్రాంతానికి చెందిన మల్‌రెడ్డి రంగారెడ్డికి కేబినేట్‌లో చోటుకల్పిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.

కడ్తాల్: బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిని నియమించాలని కోరుతూ కడ్తాల మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో ఆ పార్టీ నాయకులు పూజలు చేశారు. పార్టీకి ఏళ్లుగా సేవలు చేస్తున్నారన్నారు.

తలకొండపల్లి: తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రం గా ప్రకటించే వరకు పోరాటం కొనసాగి స్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో చేప ట్టిన రిలే నిరహార దీక్షలు మంగళ వారం 140వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమం లో జేఏసీ, పార్టీల నాయకులు అశోక్‌గౌడ్, ఆంజనేయులు, వెంకటయ్య, కృష్ణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, శరత్ చంద్ర, పవన్ పాల్గొన్నారు.

తలకొండపల్లి: యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా గంగనమోని రవీందర్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో యాదవ సంఘం సమస్యల గురించి చర్చించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం ఉపాధ్యక్షుడిగా ఈటమోని మల్లేశ్ యాదవ్, కార్యదర్శిగా మల్లేశ్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మహేశ్ యాదవ్ ఎన్నికయ్యారు.

కందుకూరు: కులమతాలకు అతీతంగా ఆలయాలను నిర్మించుకోవాలని బాచుపల్లి సర్పంచ్ యాలాల శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో ముస్లింల ఆధ్వర్యంలో చేపట్టిన మసీదు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. మత పెద్దలు ఎండీ రషీద్, ఎం డీ మదర్, ఎండీ జాహంగీర్, శ్రీశైలం, చెన్నయ్య, తామస్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్: రాజేంద్రనగర్ కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది, మామాడి మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని రెడ్డిపల్లికి చెందిన ఆయన 20 ఏళ్లగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. ఇటీవల బీజేపీ మండల ధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన పలువురు పేదలకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూతనందించింది. మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన మెటిరీయల్‌ను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హైమావతీరమేశ్, నాయకులు రాజు, విష్ణు, పాండు, అసత్, అశోక్, చంద్రయ్య తదితరులున్నారు.

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి అంతిరింతిరి ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలకు సంబంధించి మంగళవారం ఆలయ కమిటీ సమావేశమైంది. భక్తులు ఎద్ద సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు గంగిశెట్టి యాదగిరి, వెంకటయ్య, రాములు, దూసకంటి యాదయ్య, ఉప్పల రవీందర్, రమేశ్, ఆంజనేయులు, పరమేశ్, గోపాలకృష్ణ, అర్చకులు వెంకటేశ్వర శర్మ ఉన్నారు.

మొయినాబాద్ రూరల్: విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌండ్ల నిరంజన్ గౌడ్ అన్నారు. మండలంలోని నక్కలపల్లిలో మంగళవారం నగరంలోని ఏవీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థులు వేసవి ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు అంజయ్య గౌడ్, గౌండ్ల రాజు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చౌదరిగూడ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కొందుర్గు మండలం వెంకిర్యాలలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కొందుర్గు ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. కొందుర్గు నుంచి వెంకిర్యాల మీదుగా మహబూబ్‌నగర్ జిల్లా నవాపేటకు రోడ్డు మార్గంలో కాలినడకన వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో భద్రపరిచారు. మంగళవారం రవీందర్‌నాయక్ స్వగ్రామం మరికల్ గ్రామస్తులకు సమాచారం అందించినా ఎవరూ స్పందించకపోవడంతో మృతదేహన్ని పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గ్రామ మాజీ సర్పంచ్ లింగంగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఇద్దరు రిమాండ్

కందుకూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిని హత్య చేసిన ఘటనలో నిందితులిద్దరిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సీతారాం తెలిపారు. మండలంలోని సరస్వతిగూడ గ్రామానికి చెందిన మొలగాని సుధాకర్(26)పై శనివారం అదే గ్రామానికి చెందిన మాదరమోని వినయ్(27), మాదనమోని శేఖర్(33) డబ్బుల విషయంపై కర్రలు, రాళ్లలో దాడి చేశారు. దీంతో సుధాకర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు విచారణ చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితులిద్దరిని అదుపులోకి తీసుకొని మహేశ్వరం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

ఇబ్రహీంపట్నం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మట్టి తరలిస్తుండగా సోమవారం రాత్రి ఇబ్రహీంపట్నం పోలీసులు రెండు టిప్పర్లు, ఓ జేసీబీని సీజ్ చేసి, ఒకరిపై కేసు నమోదు చేశారు. మంగల్‌పల్లిలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వెనక అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి మట్టిని తవ్వి టిప్పర్లతో తరలిస్తుండగా పోలీసులు దాడులు చేసి వీటిని సీజ్ చేశారు. మట్టి తరలిస్తున్న కృష్ణపై కేసులు నమోదు చేసినట్లు సీఐ జగదీష్ తెలిపారు.

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు


సీఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత, అసత్యాలు పలికిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ దిగజారి చిల్లర వ్యక్తిలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు కర్ణాటకలోని బీదర్‌లో దొంగనోట్లు ముద్రించే ప్రిటింగ్ మిషన్ ఉందని, ఎన్నికలప్పుడు బీఆర్ఎస్ నాయకులు పంచినవన్నీ దొంగనోట్లే అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. కేసీఆర్‌పై అనుచితంగా మాట్లాడిన బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరుణాకర్, రాజేందర్‌రెడ్డి, ఐయిలేష్, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, కృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

యూట్యూబ్ చానల్‌పై చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వక్రీకరించిన సోర్స్ సంసద్ అనే యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీఐ జగదీశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు గోదల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ప్రసంగాన్ని వక్రీకరించిన యూట్యూబ్ చానల్‌పై వెంటనే కేసు నమోదు చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సత్యానారాయణ, విజయ్, కుమార్, శేఖర్, బాలశివుడు, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే కసిరెడ్డికి సన్మానం

మాడ్గుల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మాడ్గుల పీహెచ్‌సీని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా స్థాయి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, దీనికోసం ప్రభుత్వం రూ.12.70 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి కృషి ఎంతో ఉందని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను ఘనంగా సన్మానించారు. నాయకులు ఓంప్రకాష్‌రెడ్డి కనగంటి కొండలల్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

కేశంపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి గ్రామస్తులు మంగళవారం డీటీ గీతకు వినతిపత్రం ఇచ్చారు. బైర్కాన్‌పల్లి శివారులోని సర్వే నంబర్ 53/37లో నెల క్రితం రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దురాళ్లు పాతారని తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు అక్రమార్కులు హద్దురాళ్లను తొలిగించి, ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నరని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు, రాయికంటి రామచంద్రయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు, అఖిల్ ఉన్నారు.

అర్చక సమాఖ్య కార్యవర్గం.. ఏకగ్రీవం

షాద్‌నగర్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అర్చక సమాఖ్య షాద్‌నగర్ శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాద్‌నగర్ బైపాస్ రోడ్డులోని బంగారు మైసమ్మ ఆలయంలో జంగమ సమాజం షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు మఠం రాచయ్య ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. షాద్‌నగర్ అర్చక సమాఖ్య అధ్యక్షుడిగా మూలమఠం అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శిగా తరిణిమఠం కళ్యాణ్‌స్వామి ఎన్నికయ్యారు.

వైభవం.. నరసింహుడి కాల్యాణం

శంషాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విష్ణుసహస్రనామ పారాయణం, భగవత్ అనుజ్ఞ విశ్వక్సేన పూజాకార్యక్రమాలు జరిగాయి. దేవాలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాల నిర్వాహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

షాద్‌నగర్‌రూరల్, మార్చి25(ఆంధ్రజ్యోతి): సమాజంలో అందరూ సమానమేనని, పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి సూచించారు. పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దన్నారు. మున్సిపల్ కమీషనర్ సునిత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ రంగస్వామి